# చల్మెడను గెలిపిద్దాం

- అభివృద్ధికి పట్టం కడుదాం
- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేద్దాం
- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం
- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే
- పోటీలో లేకుండానే సీఎం కుర్చీ కోసం వాళ్లు కలలు కంటున్నరు
- గతంలో కొట్లాడుకొని అల్లర్లు సృష్టించిన్రు
- 300 మంది ప్రాణాలు బలిగొన్నరు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- చల్మెడ నామినేషన్ కార్యక్రమానికి హాజరు



వేములవాడ ర్యాలీలో 'మీ గెలుపు.. మా బతుకులు మలుపు' అంటూ చల్మెడకు మద్దతు తెలుపుతున్న వృద్ధుడు, పక్కన వినోద్

వేములవాడ, నవంబర్ 9: యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి, స్వరాష్ట్రంలో తొమ్మిదిన్నరేండ్ల పాలనలో జరిగిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నమ్మితో కష్టాలు తప్పవని, రాష్ట్రం అంధకారం అవుతుందని హెచ్చరించారు. గురువారం వేములవాడ అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేయగా, వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో సీఎం పదవీ కోసం పోటీ చేయని నాయకులు కూడా తమకు వస్తుందని కలలు కంటున్నారని చెప్పారు. గతంలో ఇలానే పదవుల కోసం కొట్లాడుకొని అల్లర్లు సృష్టించారని, 300 మందిని బలి తీసుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడు కూడా కొందరు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న తీరు రాష్ట్రాభివృద్ధికి విఘాతం కలిగించేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయని, తొమ్మిదిన్నరేండ్లలో కర్ఫ్యూ అంటే ఏంతో తెలియని విధంగా కేసీఆర్ పాలన అందించారని ప్రశంసించారు. కాంగ్రెసోళ్ల మాయ మాటలు గోసపడుతామని, మరోసారి హైదరాబాద్ ప్రశాంతత దెబ్బతినేలా వాళ్ల మాటలు వినిపిస్తున్నాయని విమర్శించారు. ఆ పార్టీ చివరి ముఖ్యమంత్రి తెలంగాణ వస్తే కరెంట్ ఉండదని ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. కానీ, నేడు సీఎం కేసీఆర్ వ్యవసాయంతోపాటు అన్ని రంగాలకు 24గంటల కరెంట్ ఇస్తున్నారని కొనియడారు. తొమ్మిదిన్నరేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించి, ఓట్లు అభ్యర్థించాలని కార్యకర్తలకు సూచించారు. మరోసారి గులాబీ జెండా ఎగువేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జగిత్యాల జడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పీటీసీలు మ్యాకల రవి, ఏశ వాణి, నాగం భూమయ్య, గట్ల మీనయ్య, ఎంపీపీలు బూర వజ్రమ్మ, బండ మల్లేశంయాదవ్, చంద్రయ్యగౌడ్, బైరగోని లావణ్య, రేవతి, స్వరూపారాణి, సెస్ డైరెక్టర్లు నామాల ఉమ, రేగులపాటి హరిచరణ్‌రావు, ఆకుల దేవరాజు, పొన్నాల శ్రీనివాసరావు, ఆకుల గంగారామ్, ఉమ, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, గోస్కుల రవి, మ్యాకల ఎల్లయ్య, దయ్యాల కమాలకర్, గడీల గంగాప్రసాద్, సత్తిరెడ్డి, ఏఎంసీ చైర్మన్లు ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



చల్మెడ నామినేషన్‌లో ర్యాలీలో నృత్యం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం



చీర్లవంచలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ రూరల్, నవంబర్ 9: వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా చీర్లవంచ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడోసారి సీఎంగా కేసీఆర్ గెలవాలంటే కారుగుర్తుకు ఓటేయాలన్నారు. చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో సర్పంచు రంగు సత్తమ్మ, ఎంపీటీసీ వనపర్తి దేవరాజు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు బాబు, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆశీర్వదించు పోచమ్మ తల్లి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చందుర్తి, నవంబర్ 9: వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపు కోసం పార్టీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గురువారం మండలంలోని మూడపెల్లిలో గల ముత్యాల పోచమ్మ ఆలయంలో పూజలు చేశారు. నియోజకవర్గం ఆవిర్భావం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తున్నారని, తమ ప్రచారాన్ని ఆశీర్వదించి అఖండ విజయాన్ని అందించాలని దైవాన్ని వేడుకున్నారు. తమ ప్రచారాన్ని చల్లగా చూడు పోచమ్మ తల్లి అంటూ కొలిచారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు జువ్వాడి అనిల్ రావు, సంటి బాబురావు, బొప్ప వెంకన్న, ఉపసర్పంచ్ పుల్కం రవి లింగంపల్లి బాబు, కొండ లక్ష్మణ్, వట్టిమల్ల రవి, నక్క లక్ష్మణ్, వట్టిమల్ల లక్ష్మణ్ ఉన్నారు.



రుద్రంగి నుంచి బైక్ ర్యాలీగా తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



లింగంపల్లి నుంచి బైక్ ర్యాలీగా చల్మెడ నామినేషన్‌కు వెళ్తున్న నాయకులు



చందుర్తి నుంచి బైక్‌లపై ర్యాలీగా తరలి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

# చల్మెడ నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కథలాపూర్, నవంబర్ 9: వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు నామినేషన్ కార్యక్రమానికి కథలాపూర్ మండలంలోని బీఆర్ఎస్ దళం కదిలింది. సుమారు 1500 బైక్‌లపై 3 వేల మంది మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో వేములవాడకు ర్యాలీగా వెళ్లారు. కథలాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం బాపురెడ్డి బుల్లెట్ బండి నడుపుతూ ర్యాలీని ప్రారంభించారు. ఇక్కడ ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట, నవంబర్ 9: నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం వేములవాడలో నామినేషన్ వేశారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ మండలాధ్యక్షుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ద్విచక్ర వాహనాలపై తరలివెళ్తూ జై కేసీఆర్, జై కేటీఆర్, జై చల్మెడ అంటూ నినదించారు. దీంతో దారులన్నీ గులాబీమయమైపోయాయి. తరలివెళ్లిన వారిలో మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్కం జీవన్‌గౌడ్ ఉన్నారు.

వేములవాడ రూరల్, నవంబర్ 13 : మారుపాక నంది కమాన్ వద్ద అర్బన్ మండలంలోని నాయకులు బైక్‌లపై భారీ ర్యాలీతో తిప్పాపూర్ వరకు చేరుకున్నారు. అలాగే రూరల్ మండలంలోని నాయకులు సైతం బైక్ ర్యాలీతో నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గొస్కుల రవి, ఊరడి ప్రవీణ్, జడ్పీటీసీలు మ్యాకల రవి, ఏశ వాణి, ఎంపీపీ బూర వజ్రమ్మ, బండ మల్లేశం, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచరణ్‌రావు, ఆకుల దేవరాజం, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు ఊరడి రాంరెడ్డి, ఏశ తిరుపతి, నాయకులు తరలివచ్చారు.

రుద్రంగి, నవంబర్ 9: రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రజాప్రతినిధులు బైక్‌లపై చల్మెడ నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివెళ్లారు. ఏఎంసీ వైస్ చెర్మన్ కంటెరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు జమీల బేగం, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కొమురె శంకర్, కేసీ రెడ్డి నర్సారెడ్డి, చెప్యాల గణేశ్, అంబటి గంగాదర్, మాడిశెట్టి ఆనందం, బండారి నర్సయ్య, కొడగంటి శ్యామ్, మరిగడ్డ సతీశ్, దుబ్బ రవి, బాబా, అంబటి రాములు, నర్సింగ్, ఉప్పులూటి గణేశ్, కాదాసు లక్ష్మణ్, గెంటె ప్రశాంత్, బోయిని చంద్రయ్య, తలారి నర్సయ్య, మంచె రమేశ్, దయ్యాల నారాయణ, గడ్డం మహేందర్, నరేశ్, పెద్దులు, కుమార్, గంగాధర్, గంగారెడ్డి, మల్లేశం ఉన్నారు.



కోనరావుపేట: ' జై కేసీఆర్' అని నినదిస్తున్న కోనరావుపేట బీఆర్ఎస్ శ్రేణులు



కథలాపూర్: వేములవాడకు ర్యాలీగా వెళ్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి, నాయకులు